

# ఆర్యవైశ్య మహాసభ మరింత బలోపేతం అయ్యేలా..

## ముమ్మరంగా నూతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక

- నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగేందర్ ఎంపిక
- మహిళా విభాగం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి
- అధ్యక్షురాలిగా మణుగూరు చెందిన చిత్తలూరి ఉమా
- నియామకపు పత్రాలను అందజేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్
- దారా రమేష్‌కు ధన్యవాదాలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు



కొత్తగూడెం, జూలై08(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ మరింత బలోపేతం చేస్తూ... నిరుపేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు చేయూతగా నిలిచేందుకు.. ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలు జిల్లా నలుమూలలా విస్తరించేలా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పిస్తూ నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తున్నారు ల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగేందర్‌ను సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు ధారా నగేష్, దమ్మపేట మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, కక్కిరాల శివకృష్ణ, పసుమతి వీరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



### మహిళా విభాగం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగాన్ని సైతం పటిష్టం చేస్తున్నారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్. దీనిలో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా పాల్వంచ పట్టణానికి చెందిన డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, అధ్యక్షురాలిగా మణుగూరు పట్టణానికి చెందిన చిత్తలూరి ఉమాను జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ నియమించారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయం నందు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా నగేష్, వందనపు శ్రీధర్, మహిళా విభాగ్ , ఇందుమతి నాగరత్నమని నారాయణమ్మ, స్వప్న, సమీరా, లక్ష్మీ, దీప్తి అయిత వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు "టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ - 2024" పురస్కారం

హైదరాబాద్, జూలై08(కెరటం ప్రతినిధి)

గుర్గావ్‌లోని హయాత్ రెజెన్సీలో జరిగిన ప్రతిష్టాత్మక గ్లోబల్ సిఎస్ఆర్, ఈఎస్జి అవార్డ్స్ 2024 లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ – 2024 పురస్కారం పొందింది. ఇందులో పలుకుబడి గల ప్రముఖులు సమావేశమయ్యారు. ఎల్విపిఇఐ తరఫున పబ్లిక్ రిలేషన్స్ మరియు డోనర్ ఎఫైర్స్ బృందంలోని మహావీర్ సి జైన్ పురస్కారాన్ని స్వీకరించారు. పురస్కారాన్ని స్వీకరించడంపై స్పందిస్తూ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ "సిబ్బంది అందరి అవిరామ అంకితభావం, మా దాతలు మరియు భాగస్వాముల అచంచల మద్దతుకు పురస్కారం ఒక నిదర్శనం. ఇటువంటి పురస్కారాలు అందరూ చూడగలగాలి అనే మా కృషిని కొనసాగించడానికి ప్రేరణనిస్తాయి," అన్నారు.

కార్పొరేట్ల సిఎస్ఆర్, ఈఎస్జి విధులను చర్చించి, సమీక్షించడానికి, ఈ విధులను అర్థవంతంగా నెరవేర్చడానికి మరియు శాశ్వత ప్రభావాన్ని సృష్టించడానికి వారితో భాగస్వామ్యం ఉన్న ఎన్‌జిఓలను మరియు సామాజిక సంస్థలను గుర్తించడానికి గ్లోబల్ సిఎస్ఆర్ మరియు ఈఎస్జి పురస్కారాలను రూపొందించారు. కంటి ఆరోగ్య రంగంలో కృషికి ఎల్విపిఇఐ టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ – 2024 పురస్కారం అందుకున్నది. ఎల్విపిఇఐ కంటి ఆరోగ్య పిరమిడ్ భారతదేశంలో 150 మిలియన్ ప్రజలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నది. ఇది ప్రతి సంవత్సరం 2 మిలియన్లకు పైగా కంటి సంరక్షణా సేవలను (150,000 శస్త్రచికిత్సలతో సహా) అందిస్తున్నది. ఇందులో దాదాపు 50% సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా రోగులకు ఉచితంగా ఇవ్వబడ్డాయి. 50,000కు పైగా మార్పిడులు చేయడం ద్వారా ఇది ప్రపంచంలోని అతిపెద్ద కార్నియా మార్పిడి కేంద్రా లలో ఒకటి. ఎల్విపిఇఐ ఇప్పటివరకూ 62000ం భారతీయ, ప్రపంచ కంటి సంరక్షణా నిపుణులకు శిక్షణనిచ్చింది. కొన్ని అత్యంత ప్రతిష్టాత్మక వైద్య జర్నళ్లలో 4500ం పరిశోధనా వ్యాసాలను ప్రచురించింది.

వినూత్నమైన ఎల్విపిఇఐ 'ఐ హెల్త్ పిరమిడ్' మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సరైన, సరసమైన కంటి సంరక్షణ లభ్యతను నిర్ధారించే ఒక ప్రత్యేకమైన సమగ్ర కంటి సంరక్షణా పంపిణీ నమూనా. గ్రామీణ సమాజాలలో పెట్టిన శాశ్వత కంటి సంరక్షణా కేంద్రాలు ద్వితీయశ్రేణి, అత్యంత జటిలమైన కేసులకు చికిత్స చేయ డానికి సంసిద్ధపరచిన అత్యాధునిక తృతీయశ్రేణి కంటి సంరక్షణా కేంద్రాలతో అనుసంధించబడతాయి. పరిమితమైన స్థోమత మరియు కంటి ఆరోగ్యానికి తక్కువ అందుబాటు ఉన్న దేశంలో, పిరమిడ్ నమూనా అవసరం అత్యధికం ఉన్నచోటికి దగ్గరగా కంటి సంరక్షణను తీసుకువెళుతుంది. పిరమిడ్ పునాదిలో దాదాపు 5000 మంది ప్రజలకు ప్రాథమిక పరీక్ష చేసే 'దృష్టి సంరక్షకులు' ఉంటారు. కంటి సంరక్షణ అవసరమున్నవారిని దృష్టి కేంద్రాలకు రెఫర్ చేస్తారు. 'దృష్టి కేంద్రాలు' దాదాపు 50,000 మంది ప్రజలకు ప్రాథమిక కంటి సంరక్షణా సేవలను అందిస్తాయి, కళ్ళద్దాలు పంపిణీ చేస్తాయి. 10 దృష్టి కేంద్రాల సమూహం దాదాపు 5 లక్షలమంది ప్రజలకు సేవనందిస్తూ ఒక ద్వితీయశ్రేణి కేంద్రానికి అనుసంధానించబడతాయి. ప్రస్తుతం 26 ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రాలు ఒక కంటి డాక్టర్, ప్రాథమిక శస్త్రచికిత్స సంరక్షణకు, మరికొన్ని స్థానాలలో, కార్నియా మార్పిడి వంటి క్లిష్టమైన సంరక్షణ అందిస్తున్నాయి.